విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, సోమవారం 01, జనవరి 2024

జగన్ సారూ..ఇచ్చిన హామీని మరిచిపోయారా..!

న్యాయమైన హామీలు నెరవేర్చే వరకు తగ్గేది లేదు

విశాలాంధ్ర-నంద్యాలరూరల్ : ముఖ్యమంత్రి జగన్ సారూ మాకు ఇచ్చిన హామీని మరిచిపోయారా లేక మారి పోయారా కేజీబీవీ జిల్లాఅధ్యక్షులు రమాదేవి, మెసెంజర్ జిల్లా ప్రెసిడెంట్ హిదా అతుల్లా ప్రశ్నించారు. మా న్యాయమైన డిమాండ్ల పరిష్కారం పరిష్కారం అయ్యేవరకు తగ్గేది లేదని వారు అన్నారు. మేము ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కొద్దిరోజుల నుంచి వివిధ రూపాలలో చేస్తున్న ఆందోళనలు సోమవారం నాటికి 13 రోజుకు చేరుకున్నాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమంపై సమగ్రశిక్ష ఉద్యోగుల నిరవధిక సమ్మెలో భాగంగా ఉద్యోగుల ఒంటికాలుపై నిలబడి నిరసన తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓదార్పు యాత్ర సందర్భంగా తలకి మించిన హామీలను ఇచ్చి వాగ్దానం చేశారు .కానీ ఓదార్పు యాత్రల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఈరోజు రెక్క ఆడితే డొక్కాడని ప్రజలను మోసం

చేయడం చాలా బాధాకరన్నారు.

దీక్షలకు సంపూర్ణ మద్దతు తెలిపిన దివ్యాంగుల సంఘం

ఈప్రభుత్వానికి ఉద్యోగ సమస్యలపై కనీస అవగాహన లేదని, ముఖ్యమంత్రి పాదయాత్రలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనిపక్షంలో వివిధ రూపాల్లో ఆందోళనలో చేపడతామని వారు హెచ్చరించారు. రెండు వారాల నుండి దీక్షలు చేపట్టిన సీఎం జగన్ ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గు చేటయినా విషయం అన్నారు. దీక్షల్లో శ్రీనివాసులు, కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు నోటీసు ఇచ్చిన మున్సిపల్ కార్మికులు

విశాలాంధ్ర-డోన్ రూరల్: ప్రభుత్వం మున్సిపల్‌కార్మికుల న్యాయమైన డి మాండ్ లు పరిష్కరించక పోతే ఈనెల 3 నుండి ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె చేస్తామని అబ్బాస్, గౌస్ పీరా, లక్ష్మీ రెడ్డి అన్నారు.

ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరెడ్డికి సమ్మె నోటీసు అందించారు. ఎన్నో సంవత్సరాలుగా చాలీచాలని వేతనంతో ప్రభుత్వానికి సేవచేస్తున్న తమ సేవలను ప్రభుత్వం గుర్తించకపోవడం, ఉద్యోగాలను పర్మినెంట్ చేయక పోవడం వలన పిల్లల చదువులు, పెరిగిన ఇంటి అద్దెలు భరించలేకపోతున్నామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న మున్సిపల్ తాత్కాలిక ఉద్యోగాలు క్రమబద్ధీకరించి, వెంటనే జీతాలను పెంచాలని డిమాండ్ చేశారు. శిరీష్, భాష,రమేష్, రవికుమార్, చంద్ర, విన్సెంట్ తదితర మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

నేడు సీపీఐ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

విశాలాంధ్ర-నంద్యాల రూరల్ : నంద్యాల జిల్లా కేంద్రంలో స్థానిక భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో 2024 నూతన సంవత్సర వేడుకలను నిర్వహిస్తున్నట్లు సిపిఐ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయుడు, సహకార దర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్ లు ఆదివారం పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము నూతన సంవత్సరము వేడుకలను రాష్ట్ర సమితి పిలుపుమేరకు ప్రతి సంవత్సరము జరుపు కోవడం సంతోషకరమైన విషయం మన్నారు. ముఖ్యఅతిథులుగా భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, డోన్ సిపిఐ పార్టీ కౌన్సిలర్ సుంకయ్య హాజరవుతున్నారు. అందువల్ల నూతన సంవత్సర వేడుకలకు పార్టీ నాయకులు, ఆయా మండలాల పార్టీ కార్యదర్శులు ప్రజా సంఘాల వారు

పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో గోస్పాడు సిపిఐ మండల కార్యదర్శి హరినాథ్, నంద్యాల పట్టణ మహిళా కార్యదర్శి మున్ని, గోస్పాడు మండల కార్యదర్శి లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కొత్త ఏడాది వేళ సత్సంకల్పంతో ముందుకెళ్దాం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: నియోజకవర్గ ప్రజలకు, తెలుగుదేశం పార్టీ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదివేళ సత్సంకల్పంతో ముందుకెళ్దామని ఆకాంక్షించారు. సైకో పాలన విముక్తి, అభివృద్ధి, ఆనందం, ఆరోగ్యంతో కూడిన మార్పును అందుకుందామన్నారు. ఇంటిల్లిపాదికీ

2024లో ఆనందమయం కావాలని, ఆశయాలు నెరవేర్చాలని కోరుకుంటున్నామని బుడ్డా తెలిపారు. నూతన సంవత్సరం అందరికీ శాంతి, శ్రేయస్సు, ఉల్లాసం, సంతోషాలను అందించాలని ఆకాంక్షించారు.

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: మండల కేంద్రమైన కోవెలకుంట్లలో ఆదివారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్టీయు నాయకులు వజ్రోత్సవ సంబరాల గోడపత్రిక వేడుకలు

వజ్రోత్సవాలు జయప్రదం చేయండి

ఘనంగా నిర్వహించారు.సీనియర్ నాయకుడు వై వెంకట్రామిరెడ్డి అధ్యక్షత వహించాడు. ఈ సందర్భంగామాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.ఎస్ ప్రసాద్ రెడ్డి రెడ్డి మాట్లాడుతూ ఎస్టియు సంఘం దేశ స్వాతంత్రానికి పూర్వం ఉద్భవించి నాటి నుండి నేటి వరకు ఉద్యోగ ఉపాధ్యాయుల హక్కుల రక్షణకు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి కృషి చేసిందని ఆయన అన్నారు. ఎస్టియు సంగం 75 సంవత్సరాల వజ్రోత్సవాలు జనవరి 12,13 తేదీలలో కర్నూల్ లోని ఎగ్జిబిషన్ ప్రాంగణంలో వజ్రోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సలహా అధ్యక్షుడు ఎస్. చంద్రశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇ.వి గోపాలకృష్ణ, ఉపాధ్యాయులు జి.వి నారాయణరెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, నరసింహారెడ్డి, గుర్రప్ప, శ్రీనివాసులు, మనోహర్, నాగేశ్వరయ్య, వెంకటేశ్వర్లు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన అహమ్మద్ హుస్సేన్

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్, హజ్ కమిటీ మాజీ చైర్మన్ మోమిన్ అహమ్మద్ హుసేన్ కుప్పంలో కలిశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ చంద్రబాబు తనకు శ్రీశైలం నియోజక వర్గం టికెట్ ఇవ్వాలని, తాను 40 ఏళ్లుగాపార్టీలో పని చేశానని, మీరు శ్రీశైలం నియోజకవర్గంలో ఎవరికి చేయమంటే వారి కోసం పని చేశానని తెలిపారు. ప్రస్తుతం నాకు ముస్లిం మైనార్టీలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, ఓసిలంతా మద్దతుగా ఉన్నారన్నారు. ఇంత వరకు పార్టీ మారని నేతగా పేరు ప్రతిష్టలు సంపాదించాను అన్నారు. మైనార్టీలు అధికంగా ఉన్న మా నియోజకవర్గంలో ముస్లిం మైనార్టీనీ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలు కోరుకుంటున్నారని,తనకు అవకాశం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అధినేత చంద్రబాబు త్వరలో పిలిపించి మాట్లాడతానని తెలిపారు. ఆయనతో టీడీపీ యువ నాయకుడు మోమిన్ ముస్తఫా ఉన్నారు.

భీమా సాయం అందజేత

విశాలాంధ్ర -ఉయ్యాలవాడ: కుటుంబ యజమాని మృతిచెందిన 24 గంటల వ్యవధిలోనే కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ బీమా తక్షణసాయం రూ. 10 వేలు నగదు మండల వైసీపీ అధ్యక్షుడు బుడ్డా చంద్రమోహన్ రెడ్డి అందజేశారు. గ్రామానికి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో నంద్యాల సాయంత్రం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక శనివారం మృతి చెందాడు. ఆదివారం అంత్యక్రియలు స్వగ్రామంలో ముగిశాయి. మృతుడికి వైయస్సార్ బీమా ఉండడంతో మృతుడి భార్య సుభద్రకు పంచాయతీ కార్యదర్శి జయరామిరెడ్డి, సర్పంచ్ ఓబులేసు, వెల్ఫేర్ అసిస్టెంట్ మోహన్ వారి గృహానికి చేరుకొని ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మిగిలిన రూ.90 వేలు బ్యాంకు ఖాతాలో ప్రభుత్వం జమ చేస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ లాలమ్మ గారి హుసేని, వాలంటరీ జమాల్ బీలు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ పోలీసులకు ఉత్తమ పురస్కారం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : జిల్లా కేంద్రమైన నంద్యాలలో ఆళ్లగడ్డ క్రైమ్ పార్టీ పోలీసులు జిల్లా ఎస్పీతో ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు. డీఎస్పీ వద్ద క్రైమ్ పార్టీలో విధులు నిర్వహిస్తున్న కోటేశ్వర రావు (కోటి), లక్ష్మీనారాయణ, మద్దిలేటిలు క్రిమినల్ కేసులో ప్రతిభ చూపినందుకు ఉత్తమ పురస్కారాన్ని అందుకున్నారు.ఈనెల 29న ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ రఘువీర్‌రెడ్డి వీరికి ప్రశంస పత్రాన్ని అందజేశారు. డీఎస్పీ వెంకటరామయ్య, రూరల్‌సీఐ హనుమంత నాయక్ తదితరులు ఉన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు

విశాలాంధ్ర- నందికొట్కూరు : నందికొట్కూరు నియోజకవర్గం ప్రజలు, పార్టీ కార్యకర్తలకు, బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి అభిమానులకు, ప్రజా ప్రతినిధులకు ఆదివారం ముందస్తుగా వైసీపీ నియోజకవర్గ యువనాయకులు ఎక్కల దేవి చంద్ర మౌళి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పదవి చేపట్టినప్పటి నుంచి నవరత్నాలలో భాగంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు.స్థానిక సంస్థ ఎన్నికలలో, మున్సిపల్ ఎన్నికలలో బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు 57 శాతం పదవులను ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఏపీ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి చొరువతో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఆదరించాలని చంద్రమౌళి కోరారు.

హెచ్ఐవి బాధితులకు వస్త్రాలు.. మందులు పంపిణీ

విశాలాంధ్ర - నంద్యాల : నూతన సంవత్సరం సందర్భంగా పరివర్తన లైఫ్ సెంటర్‌లో అనంతరాజు, యూకే యూరప్ వైసీపీ ఇన్చార్జ్ ఆధ్వర్యంలో ఆదివారం హెచ్ఐవి బాధితులకు నూతన వస్త్రాలు, మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల జె.సి.ఎస్ అధ్యక్షుడు దాల్మిల్ అమీర్, జిల్లా వైసీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు రామ సుబ్బయ్య, ప్రతాపరెడ్డి, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ రాయలసీమ జోన్ ఇంచార్జ్ ఫయాజ్, లీగల్ సెల్ కడియం బాబు అంబేద్కర్, ఎడ్యుకేషనల్ సెల్ భాస్కర్, నేస్తం సుధారాణి, లింకన్ తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డలో బీజేపీ జెండా ఎగరవేద్దాం

విశాలాంధ్ర - చాగలమర్రి: త్వరలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఆళ్లగడ్డ నియోజకవర్గంలో బీజేపీ జెండాను ఎగరవేద్దామని ఆళ్లగడ్డ నియోజక వర్గ భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి భూమా కిషోర్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం మండలంలోని పెద్ద బోధన గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఆగడాలను అరికట్టేందుకు అన్ని పార్టీలు ఏకమై గద్దె దించాలని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో టిడిపి జనసేన పార్టీతో పొత్తు ఆళ్లగడ్డ శాసనసభస్థానానికి పోటీ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో బిజెపితో పొత్తు కుదిరి కుదుర్చుకునేందుకు జనసేన టీడీపీ సిద్ధమయ్యాయని ఇందులో భాగంగానే ఆళ్లగడ్డ స్థానాన్ని బిజెపికి కేటాయిస్తుందని ధీమా వ్యక్తం చేశారు.పెద్ద భోదనం గ్రామంలో నిర్మాణంలో ఉన్న సిఎస్ఐ చర్చిని ఆయన పరిశీలించారు. చర్చి నిర్మాణం కు తన వంతు సహకారం రూ.50,000లు అందించారు.

ఇది చేతకాని దద్దమ్మ ప్రభుత్వం- ఇరిగెల రాంపుల్లారెడ్డి

విశాలాంధ్ర -చాగలమర్రి: రాష్ట్రంలో చేతకాని దద్దమ్మ ప్రభుత్వం అమలవుతుందని దీన్ని ప్రజలు త్వరలోనే ఇంటికి సాగనంపుతారని జనసేన ఆళ్లగడ్డ ఇన్‌చార్జ్ ఇరిగెల రాంపులారెడ్డి విమర్శించారు. చాగలమర్రిలోని అడ్డవాగువద్ద గత 20రోజులుగా నాయ కురాలు చంద్రకళ వహీదా ఇందుమతి,సీఐటీయూ నాయకులు పద్మావతి నాగమణి సంజమ్మ వై.పద్మావతిల ఆధ్వర్యంలో అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక నిరసన దీక్షలకుజనసేన పార్టీ తరఫున కార్యకర్తలతో కలిసి ఆదివారం సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీల న్యాయమైన కోరికలు తీరాలంటే రాబోయే ఎన్నికల్లో ఈ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఎమ్మెల్యే అంగన్వాడీల సమస్యలపై ఏనాడూ స్పందించ లేదని ఇలాంటి ఎమ్మెల్యే మనకు రావడం మన దురదృష్టమని విమర్శించారు. ఇలాంటి చేతగాని శాసనసభ్యున్ని మార్చేందుకు వారి అధిష్టానం కూడా యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయని విమర్శించారు. నాయకులు సుధాకర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, నారాయణరెడ్డి, జున్ను ప్రసాద్‌రెడ్డి, సుబ్బయ్య, ఉప్పు మాభాష, జయసూర్య, రామకృష్ణ, ఆయా గ్రామాల అంగన్వాడీ కార్యకర్తలు సహాయకులు పాల్గొన్నారు.

కోవెలకుంట్ల : ధర్నా చేపట్టిన అంగన్వాడీలు

కోవెలకుంట్ల : మండల కేంద్రమైన కోవెలకుంట్లలో ఆదివారం గ్రామ పంచాయతీ సర్కిల్‌లో అంగన్వాడీల నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరుకున్న సందర్భంగా మానవహారం నిర్వహించి ప్లేటు గరిటెలతో శబ్దం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ జిల్లా నాయకులు సుధాకర్, అంగన్వాడి జిల్లానాయకులు మండలలోని అంగన్వాడిలు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా పేదలకు సేవలు-పోతిరెడ్డి

దివ్యాంగుడికి రూ.15వేలు ఆర్థికసాయం

విశాలాంధ్ర -కొలిమిగుండ్ల : పేదల సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషి చేస్తూ పోతిరెడ్డి సేవా సమితిద్వారా వారికి సేవలందిస్తానని జిల్లా తెలుగు దేశం పార్టీ మాజీ ఉపాధ్యక్షుడు పోతిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి అన్నారు. ఆదివారం మండలం కేంద్రంలోని పోతిరెడ్డి రామ సుబ్బారెడ్డి సేవ సమితి కార్యాలయంలో బందార్లపల్లి గ్రామం వడ్డే పెద్దిరాజు అనే దివ్యాంగుడికిరూ.15 వేల ఆర్థికసాయం ఆయన అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 5 లేదా 11వ తేదీ తర్వాత మండలంలోని అన్ని గ్రామాలను సందర్శించి సేవలంది స్తానన్నారు. అన్ని వర్గాల ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు మండలంలోని అన్ని గ్రామాల్లో పర్యటి స్తానన్నారు. ఇప్పటికే సేవా సమితి ద్వారా పేదలను ఆదు కోవడంతో పాటు పలు కార్యక్రమాలను చేపట్టామన్నారు. రాజకీయాలకు అతీతంగా సేవలందిస్తున్నానని ప్రజలందరూ సద్వినియోగం చేసుకుంటూ ఆదరించాలని కోరారు.

చీపురు పట్టి చెత్త శుభ్రం ప్రయత్నం చేసిన కమిషనర్.. అడ్డుకున్న కార్మికులు

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె

కమిషనర్ కు కార్మికులకు మధ్య వాగ్వివాదం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : మున్సిపల్ వర్కర్స్ తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గత ఐదు రోజులుగా సమ్మె చేస్తున్నారు. డిమాండ్ల సాధన కోసం మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెలో ఆదివారం ఉద్రిక్తత పరిస్థితులు ఏర్పడ్డాయి. పారిశుద్ధ్య కార్మికుల సమ్మె కారణంగా పట్టణంలో ఎక్కడ చెత్త అక్కడే నిల్వ ఉండడంతో వాటిని తొలగించేందుకు చెత్త వాహనాలను బయటకు తీసుకెళ్ళేందుకు కమిషనర్ కార్యాలయ సిబ్బంది ప్రయత్నించడంతో ఉద్రిక్తత ఏర్పడింది. ఈ దశలో సీఐ రమేష్ బాబు, పట్టణ ఎస్సై వెంకట్ రెడ్డి సిబ్బందితో మున్సిపాలిటీ కార్యాలయానికి చేరుకున్నారు. సమ్మెను ఆటంక పరచమని అయితే వాహనాలను తీసుకెళ్ళేందుకు అంగీకరించాలని సిఐ కార్మికులను కోరారు. అందుకు కార్మికులు ససేమీరా అంటూ మున్సిపాలిటీ కార్యాలయ గేటు వద్ద అడ్డంగా కూర్చున్నారు. తాలూకా బిజెపి బాధ్యులు భూమా కిషోర్ రెడ్డి కూడా కార్మికులకు మద్దతుగా పురపాలక కార్యాలయం వద్దకు చేరుకున్నారు. సీఐ రమేష్ బాబు, కమిషనర్ రమేష్ బాబులు కార్మికులకు ఎంత నచ్చజెప్పినా కార్మికులు అంగీకరించలేదు.. చివరకు చేసేది ఏమీ లేక పురపాలక సిబ్బంది, పోలీసులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేంతవరకు సమ్మె కొనసాగిస్తామని మున్సిపాలిటీ కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య తెలిపారు.

చీపురు పట్టి రోడ్లు వుడ్చేందుకు ప్రయత్నించిన కమిషనర్.. అడ్డుకున్న కార్మికులు

మున్సిపల్ కార్మికులు గత ఐదు రోజులుగా సమ్మె చేస్తుండడంతో పట్టణంలో చెత్త ఎక్కడికక్కడే పేరుకుపోయింది. దీంతో కమిషనర్ ఏవి రమేష్ బాబు ఆదివారం చీపురు పట్టి వీధులను శుభ్రం చేసేందుకు ప్రయత్నించారు. వీధులను ఊడ్చేందుకు ప్రయత్నిస్తున్న కమిషనర్ ను సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకున్నారు. కమిషనర్ చేతిలో నుంచి చీపురు లాక్కున్నారు. తాము చేస్తున్న సమ్మెను నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నించడం సబబు కాదని కమిషనర్ తో కార్మికులు వాదనకు దిగారు. దీంతో కమిషనర్ అక్కడి నుంచి వెళ్ళిపోయారు.

నంద్యాల : ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్రవ్యాప్త ఆందోళన కార్యక్రమంలో భాగంగా ఆదివారం నంద్యాల జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పట్టణ ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ప్రతాప్, అధ్యక్షులు రంజిత్, సహకారదర్శి ఎం మస్తానయ్య, శివరాముడు, రాముడు, కిరణ్, లక్ష్మయ్య, మద్దయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన కోరికలను తీర్చాలని, సమాన పనికి సమాన వేతనం, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం నెలకు 26వేల గౌరవ వేతనం తదితర డిమాండ్లను తీర్చాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

నంద్యాల, ఆత్మకూరు మైనార్టీలను పాకిస్తాన్ తో పోల్చి చిచ్చుపెట్టడానికేనా..!

భూమా నాగిరెడ్డి ప్రచారం చేస్తుంటే వీధులు పట్టుకొని తిరిగింది గుర్తు లేదా శిల్పా

మైనార్టీలు తన్ని తరిమిగొడతారు...శిల్పా కుటుంబానికి మాస్ వార్నింగ్

సీనియర్ న్యాయవాది, తెలుగుదేశం నాయకులు తులసిరెడ్డి

విశాలాంధ్ర - నంద్యాల: నంద్యాల రాజకీయాలు సినిమా డైలాగులను మించిపోతున్నాయి. ఎన్నికలు సమీపించే ముందు నేతలు మాటలు కోటలు దాటుతున్నాయి. సామాజిక సాధికార బస్సు యాత్రలో మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మైనార్టీలపై చేసిన వ్యాఖ్యలు ఎంత దుమారం లేపుతుందో అర్థం కాని పరిస్థితి. రాజకీయ ఆట మొదలైంది ఇండియా, పాకిస్థాన్ ఆట మొదలయిందంటూ మైనార్టీలను కించపరిచే విధంగా మాట్లాడడంతో మైనార్టీలు శిల్పా కుటుంబంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నంద్యాల తెలుగుదేశం జిల్లా కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్, మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, సీనియర్ న్యాయవాది తులసి రెడ్డి, ఎన్.ఎం.డి.ఫిరోజ్, మాజీ కౌన్సిలర్ చింతల సుబ్బారాయుడు, గోగిశెట్టి నరసింహారావు పాత్రికేయుల సమావేశంలో శిల్పా కుటుంబంపై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా తాతిరెడ్డి తులసిరెడ్డి మాట్లాడుతూ మైనార్టీలను రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తే తన్ని తరిమిగొడతారని హెచ్చరించారు. మమ్మల్ని టచ్ చేసి చూడు మరో భూమా నాగిరెడ్డిని చూస్తావని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఫ్యాక్షన్ ఎప్పుడైనా చూసావా నీకు తన్నులు తినడం తప్ప ఏమి తెలుసన్నారు. కర్నూల్ లో కొట్టించుకున్న దెబ్బ ఇంకా మరచిపోలేదా అని ఎద్దేవా చేశారు. గతంలో ఖండే శ్యామ్ సుందర్ లాల్ నాకు రెండు వార్డులిస్తే గెలిపిస్తానని చెప్పినా ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి వైసిపి అభ్యర్థిని భారీ మెజార్టీతో ఓడించి రాష్ట్ర చరిత్ర సృష్టించారన్నారు. 20 ఏళ్లుగా మున్సిపాలిటీ హస్తగతం చేసుకుని నెలకు కోటి సంపాదిస్తున్నావని ఆరోపించారు. టిడిపి జిల్లా అధ్యక్షులు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ వైసిపి నాయకులకు సామాజిక సాధికారిత అంటే అర్థం తెలుసా అని ప్రశ్నించారు. అన్ని కులాలను సమానంగా చూడకుండా వారి సామాజిక వర్గాల వారికే మంచి పదవులు ఇస్తున్నారని విమర్శించారు. పవర్ లేని పదవులు ఇతర సామాజిక వర్గ ప్రజలకు ఇస్తున్నారని, తిరుమల చైర్మెన్ పదవి ఎవరికీ ఇచ్చారు, ఇప్పుడు ఎవరికి ఇచ్చారో తెలుసన్నారు.మాజీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ శిల్పా మోహన్ రెడ్డి మాట్లాడిన మాటలు మంచి పద్ధతి కాదన్నారు. రాజకీయాలు హుందాగా చేయాలని, మత ఘర్షణలని రెచ్చగొట్టే విధంగా మాట్లాడడం సబబు కాదన్నారు. సాధికారిక యాత్ర అంటే అర్థం తెలియదు, బడ్జెట్ అంటే తెలియదు కేవలం జగన్ భజన తప్ప ఏమి తెలియదన్నారు. టీడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ మాట్లాడుతూ బస్సు యాత్ర ద్వారా వ్యాపారులకు కోటి నష్టం వాటిల్లిందని, బస్సు యాత్ర ఫ్లాప్ అయితే సక్సెస్ అయిందని చెప్పుకోవడం విడ్డూరమన్నారు. చంద్రబాబు సభకు అనుమతి ఇవ్వలేదని, వైసిపికి అనుమతి ఎలా ఇచ్చారో పోలీసులు చెప్పాలన్నారు. సందే ఎమ్మెల్యే వద్దని ప్రజలు భావిస్తున్నారని, మున్సిపల్ కౌన్సిల్ సాక్షిగా గొర్రెలు, పశువులని సంబోధించడం వారికే చెల్లుబాటు అయిందన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- నందికొట్కూరు: నిత్యం ప్రజా సేవకు పరితపించే ఎమ్మెల్యే తొగురు ఆర్థర్ జన్మదిన వేడుకలు సందర్భంగా ఆదివారం నందికొట్కూరులోని రబ్బాని కాంప్లెక్స్‌లో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జన్మదిన కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని వీధుల్లోని నిరాశ్రయు లకు ఫలహారం, పట్టణ నిరాశ్రయుల వసతి గృహంలో మధ్యాహ్నం భోజనం, ప్రభుత్వ వైద్యశాలలోని రోగులకు బ్రెడ్లు,పండ్ల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్ల రబ్బానీ, రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ హాజీ అబ్దుల్‌సుకుర్, మున్సిపల్ కౌన్సిలర్లు మొల్ల జాకీర్ హుస్సేన్, ఉండవల్లి ధర్మారెడ్డి, వైసీపీ జిల్లా యస్సీ విభాగం అధ్యక్షులు సగినేల. వెంకటరమణ, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి డా.వనజ, మాజీ సింగిల్ విండో అధ్యక్షులుచందమామల బాలస్వామి, నాయకులు విశ్రాంతపోలీసు అధికారి పేరు మాల్ల జాన్, తమడపల్లి విక్టర్, దామెరాకుల జీవన్ సుందర్ రాజు, తాటిపాటి అయ్యన్న, భాస్కర్, వెంకటస్వామి, దివాకర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, షరీఫ్, ఇతర వైసీపీ నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే ఆర్థర్ అభిమానులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర - శిరివెళ్ల : మండల పరిధిలోని మేజర్ పంచాయతీ యర్రగుంట్లలోని యాదవ్ కాలనీలో నివాసముంటున్న తెలుగుదేశం పార్టీ వార్డు సభ్యుడు బాబు ఇటీవల మృతి చెందారు.మృతి చెందిన బాబు కుటుంబ సభ్యులకు తక్షణసాయంగా ఆయన సతీమణికి రూ.10వేలు అందించారు. ఎంపీటీసీ-2 కమతం జయరామిరెడ్డి, పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ లక్ష్మీప్రసాద్, లింగమయ్య, రాము, మోటార్ సుబ్బయ్య, ఆంజనేయులు, కమతం సుబ్బారెడ్డి, నారాయణలతో నాటు నాయకులు బాధిత కుటుంబాన్ని సందర్శించి ఓదార్చారు.అనంతరం ఎంపీటీసీ జయరామిరెడ్డి మాట్లాడుతూ మృతి చెందిన బాబు పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ చురుకుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటూ టీడీపీ, భూమ అభిమానిగా ఉండేవారన్నారు.

వైసీపీ మండల ప్రధాన కార్యదర్శికి అభినందనల వెల్లువ

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : మండల కేంద్రానికి చెందిన బీగాల వెంకట సుబ్బయ్యను వైసీపీకొలిమిగుండ్ల మండల ప్రధాన కార్యదర్శిగా అధిష్టానం నియమించింది. ఆదివారం మండల కేంద్రంలోని జ్వాల కాంప్లెక్స్ నందు అభిమానులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి వెంకటసుబ్బయ్యను ఘనంగా సన్మానించారు. ఇటీవల వైసీపీ అధిష్టానం మండల నూతన కమిటీని నియమించడంలో కమిటీలో ఆయనకు చోటు లభించింది. వైసీపీ అభివృద్ధికి పాడుపడుతున్న ఆయన మరిన్ని ఉన్నత పదవులు పొందాలని అభిమానులు ఆకాంక్షించారు. తనపై నమ్మకంతో మండల ప్రధాన కార్యదర్శిగా నియమించినందున బనగానపల్లి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, మండల కన్వీనర్ అంబటి గురివి రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

పర్యావరణాన్ని రక్షించండి

విశాలాంధ్ర -నంద్యాల: నంద్యాలపట్టణం పద్మావతి నగర్‌లోని ఎల్ కెఆర్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ప్రకృతిని ప్రేమించండి, పర్యావరణాన్ని రక్షించండి అనే అంశంలో **'అమేజింగ్ నల్లమల'** అనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అటవీశాఖ అధికారి వినూత్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భగా వినీత్‌కుమార్ మాట్లాడుతూ అడవులు అంతరించిపోతున్నాయన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించు కోవడం అందరి బాధ్యతన్నారు. పర్యావరణం వచ్చదనంగా ఉంటే అందరూ ఆరోగ్యంగా ఉంటారని, వాతావరణ కాలుష్యం నుండి కాపాడు కోవచ్చన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని అంశంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో సందేశాత్మకంగా ఉన్నాయన్నారు. పాఠశాల డైరెక్టర్ జె.కళ్యాణకుమార్‌రెడ్డి మాట్లాడుతూ బాల్య దశ నుండి పర్యావరణంపై అవగాహన కల్పించుటకు ఇటువంటి కార్యక్రమం ఏర్పాటు చేయడమైందన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సనత్ కుమార్, పాఠశాల కోఆర్డినేటర్ శ్రీకాంత్, ఏవో బాబి, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

ఎల్లెల్సీ నీటి కోసం ఇరు గ్రామాల రైతుల వాగ్వివాదం

విశాలాంధ్ర-హెరాలగుంద : తుంగభద్ర డ్యాం ద్వారా విడుదలయ్యే నీటి ద్వారా మండలంలో ఆయకట్టు పంటలను రైతులు పండించుకునేవారు తుంగభద్ర డ్యాం ప్రారంభం నుండి హెరాలగుంద వద్ద ఉన్న 184 కిలోమీటర్ వరకు మండలంలోని ఆయా గ్రామాల్లో ఎల్ఎల్సీ కాలువ నీటితో ప్రవహిస్తుంది. ఎల్లెల్సీకాలువ నీటిని ఆయకట్టు రైతులు వరి పొద్దు తిరుగుడు జొన్న సజ్జ వేరుశనగ పంటలను పండించుకుంటారు. అయితే తుంగభద్ర డ్యాంలో నీటి నిల్వ ఎక్కువ లేక పోవడంతో రవి పంటకు అధికారులు ఎల్ఎల్సీ దిగువ కాలువకు నీటిని 25న నిలిపివేశారు ఉన్న నీటిని కాపాడుకోవడానికి హెరాలగుంద గజ్జెహళ్లి వంద వాగాలి తదితర గ్రామాల రైతులు మిరప పత్తి ఇతర వాణిజ్య పంటలను పండించుకోవడానికి ఎస్కేప్ లో సహాయంతో నీటిని నిల్వ చేసుకున్నారు. కాల్వలో నిలబడిన నీటిని రైతులు వంట పొలాలకు ఆయిల్ ఇంజన్లు విద్యుత్ మోటార్ల ద్వారా నీటిని తోడేసుకుని పంటలను పండించుకుంటున్నారు. అలాగే పశువులకు తాగునీటిని త్రాగించే వారమని పశువుల యజమానులు తెలిపారు. వందవాగలి వద్ద ఎస్కేపుల సహాయంతో ఎల్ఎల్సీ కాలువలో నీటిని రైతులు నానా కష్టపడి నిల్వ ఉంచుకున్నారు. అయితే గజ్జిహళ్లి రైతులు మిరప పంటలు ఎండిపోతున్నాయని, మాకు కూడా నీటిని విడుదల చేయాలంటూ వందవాగాలి రైతులతో వాగ్వివాదానికి దిగారు. హచ్చోళ్లి డిస్ట్రిబ్యూట్ కి నీటిని మళ్లించుకోవడానికి రైతులు ప్రయత్నించుగా ఇతర గ్రామాల రైతులు అడ్డుకున్నారు దీనితో రైతుల మధ్య వాదోప వాదాలు జరిగాయి. రైతులు ఒకరికొకరు అరుచుకొని కేకలు వేయడంతో రెండు గ్రామాల రైతులు వందల సంఖ్యలో గుమి కూడడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. అయితే ఇరుగ్రామాల రైతుల్లో సఖ్యత కొరవడంతో ఎల్ఎల్సీ నీరు ఎవరికీ వద్దంటూ ఎలా వచ్చాయో అలా వెళ్ళిపోతే మంచి దంటూ కోపంతో ఎస్కేప్లను అడ్డువేసిన బండలను రాళ్లను తొలగించడంతో భారీస్థాయిలో నీరు కిందకు ప్రవహించాయి. దీంతో రైతులు కంగుతున్నారు. నీటినిల్వ ఉండకుండా పోవడంతో లక్షలాది రూపాయలు ఖర్చుపెట్టి మిరప పంటను వేశామని, కాలువలో నీరుంటే అధిక దిగుబడి సాధించి లాభాల బాటలో ఉండి అప్పులు తీర్చుకొనే వార మని రైతన్నలు పేర్కొన్నారు. వర్షాలు లేక నీరు లేక రైతులు అల్లాడుతున్నారు ఎల్లెల్సీ దిగువ కాలువలో నిల్వ ఉంచిన నీటి కోసం రైతన్నలు ఘర్షణలకు దిగుతున్నారు.

సమస్యల వలయంలో స్టడీ సర్కిల్

- ఏళ్లు గడిచిన ప్రారంభం కానీ శిక్షణ తరగతులు
- నిరుపయోగంగా మారిన బాత్రూంలు
- ఇతర శాఖల విధుల్లో సిబ్బంది
- ఇన్‌చార్జ్ డైరెక్టర్లతో నీరుగాడుతున్న స్టడీ సర్కిల్

నిరువయోగంగా మారిన ఆంధ్రప్రదేశ్ బీసీ స్టడీ సర్కిల్

ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

పెచ్చులూడిన బాత్రూంలు

బీటలు వారిన గోడలు

వెలగలబోతున్న లైబ్రరీ

విశాలాంధ్ర - కల్లూరు: బడుగు బలహీన వర్గాల నిరుద్యోగ అభ్యర్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన స్టడీ సర్కిల్ నేడు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్న పట్టించుకునే నాధుడే కరువాడని నిరుద్యోగులు మండి పడుతున్నారు. గత కొన్నేళ్లుగా రెగ్యులర్ డైరెక్టర్లు లేక ఇన్చార్జి డైరెక్టర్లతో విధులు నిర్వహించడంతోనే సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడ చందాగా మారి రోజురోజుకు శిక్షణలు కరువై నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాల పోటీ శిక్షణలు అందని ద్రాక్షలా మారాయని నిరుద్యోగులు పేర్కొంటున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమయ్యే అభ్యర్థులకు ఉచితంగా శిక్షణతో పాటు మెటీరియల్ స్టైఫెండ్ అందించి అనేకమంది నిరుద్యోగ అభ్యర్థులకు అండగా నిలవాల్సిన స్టడీ సర్కిల్ నేడు నిధులు లేక స్టడీ సర్కిల్లో అనేక సమస్యలు దీర్ఘకాలికంగా పరిష్కారం కాక కొట్టుమిట్టాడుతుందని కనీసం దినపత్రికలు కూడా అందించలేని లైబ్రరీ స్టడీ సర్కిల్లో దర్శనమిస్తుందని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్టడీ సర్కిల్లో ఇతర ప్రాంతాల నుండి వచ్చి లైబ్రరీలో కావలసిన మెటీరియల్ తీసుకొని చదువుకొని పోటు పరీక్షలకు సిద్ధమయ్యే ఎసులు బాటును రీడింగ్ రూములను గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసినప్పటికీ నేటి ప్రభుత్వ పాలనలో ఒకశిక్షణ కూడా పూర్తిగా ని పరిస్థితులు దాపురించాయని అభ్యర్థులు పేర్కొంటున్నారు. స్టడీ సర్కిల్ లో ఉన్న భవనాల శిధిలా వస్థకు చేరి పెచ్చులు పడుతున్నాయని బాత్రూంలో ఫ్లోరింగ్ కుంగి కుళ్ళి నవాసంలో వేద జల్లుతున్నాయని బాత్రూంలోకి వెళ్లాలంటే ముక్కు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితిలో ఉన్నాయని నిరుద్యోగులు మండిపడుతున్నారు. స్టడీ సర్కిల్కు నీటిని సరఫరా చేసే పైపు లీకై గత కొన్ని నెలల నుండి నీరు లేక బాత్రూంలో వాడలేని పరిస్థితిలో నెలకొన్నా యని, కనీస అవసరాల కోసం పక్క కార్యాలయం లోని టాప్ దగ్గర బిం దెలతో నీళ్లు తెచ్చి వాడుకోవాల్సిన పరిస్థితులు స్టడీ సర్కిల్లో దాపరించాయని అధికారుల తీరుపై మండిపడుతున్నారు. క్లాస్ రూములు నిర్వహించకపోవడంతో క్లాస్ రూమ్ లో ఉన్న కుర్చీలు ఖాళీగా దర్శనమిస్తూ వెలవెలబోతున్నాయి. లక్షలు జీతం తీసుకునే అధికారులు చుట్టచూపులా వచ్చి వెళ్లడం తప్ప స్టడీ సర్కిల్ నిర్వహణపై దృష్టి సారించడం లేదని రెగ్యులర్ డైరెక్టర్ లేకపోవడంతో పోటీ పరీక్షల శిక్షణలు రోజురోజుకు కనుమరుగైపోతున్నాయని దీంతో పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే బడుగు బలహీన వర్గాల అభ్యర్థులకు శిక్షణలు సకాలంలో అందక తీవ్రంగా నష్టం జరుగుతుందని నిరుద్యోగులు మండిపడుతున్నారు. మరోపక్క స్టడీ సర్కిల్లో విధులు నిర్వహించే ఉద్యోగులను ఇతర శాఖలకు తరలించి జీతం ఒకచోట పని మరోచోట అన్న చందాగా ర వాడుకుని వదిలేస్తున్నారని సిబ్బంది సమయపాలన పాటించకపోవడంతో నిరుద్యోగులు వచ్చిన వారిని వెళ్లే పరిస్థితిలు నెలకొన్నాయి. సర్కిల్ దగ్గరికి వెళ్లి కనీసం పేపర్ చూడలేని పరిస్థితిలో నిరుద్యోగులకు దాపరిచాయని నిర్వహణపై యువత ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి స్టడీ సర్కిల్లో శిక్షణలు ప్రారంభించి దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలని నిరుద్యోగులు వేడుకొనుచున్నారు.

అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉద్రిక్తత నిర్వహిస్తాం

ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప

విశాలాంధ్ర -ఎమ్మిగనూరు: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లు తక్షణమే ప్రభుత్వం స్పందించి పరిష్కరించాలని లేనిపక్షంలో అంగన్వాడీల ఆందోళన ఉద్రిక్తం చేవడతామని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మునెప్ప తెలిపారు. అనంతరం ఎమ్మినూరులో అంగన్వాడి కార్మికుల సంఘాలైన ఏఐటీయూసీ, సిఐటియు, ఐఎఫ్టియు చేపట్టిన 20 రోజుల సమ్మెకు మద్దతు తెలుపుడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్. మునెప్ప మాట్లాడుతూ అంగన్వాడీల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని గత నాలుగున్నర సంవత్సరాలగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసిన స్పందించకపోవడం చాలా దారుణమని, 2019 ఎన్నికల ముందు జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర సందర్భంగా వైసిపి ప్రభుత్వం అధికారంలోకొస్తే సమాన పనికి సమాన వేతనాన్ని ఇస్తామని, అదేవిధంగా తెలంగాణ కన్నా వెయ్యి రూపాయలు అదనంగా జీతాలు పెంచుతామని వాగ్దానాలు చేసినప్పటికీ వాటిని అమలుపరచడంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని సందర్భంగా ఆయన తెలిపారు. తెలంగాణలో అంగనవాడి హెల్పర్స్కు 13,650 రూపాయలు జీతాలు ఇస్తే ఆంధ్రప్రదేశ్లో మాత్రం 11,500 మాత్రమే జీతాలు ఇవ్వడం జరుగుతుందని, ఈ లెక్కన చూసుకుంటే ఆంధ్రప్రదేశ్ కన్నా తెలంగాణలో అంగన్వాడి వర్కర్స్ 2150 రూపాయలు అదనంగా ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ న్యాయమైన సమస్యలను పరిష్కరించకపోతే అంగన్వాడీల ఉద్యమాన్ని మరింత ఉదృతం చేస్తామని వారు రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమ్మెలో అంగన్వాడి సంఘాల నాయకులు కృష్ణవేణి, నాగ శిరోమణి, గోవర్ధనమ్మ,నాగలక్ష్మి, బసమ్మ,వెంకటలక్ష్మి, మరియు సిపిఐ పట్టణ కార్యదర్శి జి రంగన్న, ఐఎఫ్టియు నాయకులు రాజు,ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి తిమ్మ గురుడు, ఏఐటీయూసీ తాలూకా సహాయ కార్యదర్శి విజయేంద్ర,ఏఐటీయూసీ నాయకులు కవుల్ రాజు,అల్లా బకాష్, తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలి

పత్తికొండ: అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్ డిమాండ్ చేశారు. ఆదివారం అంగన్వాడీలు తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ కోరమండల్ దగ్గర చేపట్టిన 20వ రోజు సామూహిక నిరాహార దీక్షల కు సిపిఎం సంఘీభావం తెలిపింది. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడుతూ అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీలకు పిఎఫ్, ఈ ఎస్ఐ సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్ష ,కార్యదర్శులు కాశీ విశ్వనాథ్, గోపాల్, అంగన్వాడి నాయకు రాళ్లు కాంతమ్మ, షాజహాన్, పద్మజ, స్వర్ణలత, జ్యోతి, సుంకులమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర- ఆదోని : మునిసిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే ప్రభుత్వం పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజయ్ బాబు డిమాండ్ చేశారు. ఆదివారం మున్సిపల్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ నాయకులు,మున్సిపల్ కార్మికులు మున్సిపల్ గ్రౌండ్ నుంచి ర్యాలీగా బయలుదేరి కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్లో గౌరవాధ్యక్షుడు ఓబి.నాగరాజు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించే అజయ్ బాబు మాట్లాడుతూ మునిసిపాలిటీలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని, పనికి తగ్గ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించి, సచివాలయ వ్యవస్థను రద్దు చేయాలని, పాత మాస్టర్ విధానాన్ని అమలు చేసి తీరాలని కోరారు. పలు డిమాండ్ల సాధనకై రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఆధ్వర్యంలో చేపడుతున్న సమ్మెలో కార్మికుల అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మునిసిపల్ కార్మికుల సమస్యల పరిష్కరించలేని పక్షంలో జనవరి 3 నుంచి సమ్మెను చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు వైటి.భీమేష్, వెంకన్న,సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్షులు గంగన్న, హుసేని,షేక్షావలి, బోయ ప్రకాష్,సత్యనారాయణ, లక్ష్మన్న,జాన్ బాబు, అర్జున్, సుశీలమ్మ,నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణికుల భద్రతే రైల్వే లక్ష్యం

విశాలాంధ్ర-కోసిగి: రైలులో ప్రయాణించే ప్రతి ప్రయాణికుడి భద్రతే లక్ష్యంగా రైల్వేశాఖ పని చేస్తుందని గుంతకల్ డివిజన్ సీనియర్ డీపీవో చౌహాన్, సీనియర్ డీఎస్వో చంద్రశేఖర్లు పేర్కొన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని ఆస్పరి, కుప్పగల్లు,కోసిగి, మంత్రాలయం రైల్వే స్టేషన్లను పరిశీలించారు. అక్కడున్న ప్రయాణికులతో ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైలులో ప్రయాణిస్తున్నప్పుడు ప్రయాణికులు బాధ్యతాయుతంగా ఉండాలని, రన్ఓవర్, చైన్ పుల్లింగ్, లెవెల్ క్రాసింగ్ వంటివి చేయరాదన్నారు. అదేవిధంగా రైల్వే స్టేషన్లలో ప్లాట్ ఫామ్ ఇటు నుంచి అటువైపు పట్టాలపై దాటకూడదని, రైల్వే వారు ప్రత్యేకించి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాలు చేపట్టడం జరిగిందని, ప్రతి ఒక్కరూ ఫుడ్ ఓవర్ బ్రిడ్జి పై నడిచి ప్లాట్ ఫామ్ లకు వెళ్ళాలన్నారు. రైల్వే ట్రాక్ లపై ప్రమాదాలు అత్యధికంగా జరుగుతున్నాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని ఈప్రమాదాలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. కోసిగి రైల్వే స్టేషన్ను సందర్శించినప్పుడు గ్రామస్తులు రైల్వే స్టేషన్ లో తాగునీరు, మరుగుదొడ్ల కనీస సౌకర్యాలు కల్పించాలని(16381)(16382)అదేవిధంగా పూణే, కన్యాకుమార్, రాయలసీమ ఎక్స్‌ప్రెస్‌లు కోసిగి స్టేషన్‌లో ఆగే విధంగా చూడాలన్నారు. గుంతకల్లు నుండి గుల్బర్గాకు వెళ్లే ప్యాసింజర్ రైలు పునః ప్రారంభించాలని గ్రామస్తులు వినతిపత్రం అందజేశారు. ఈసమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని వారు హామీ ఇచ్చారు. అదేవిధంగా చైన్ పుల్లింగ్, లెవెల్ క్రాసింగ్, ప్రమా దాలపై ప్రత్యేకంగా నుక్కడ్ నాటకరూపంలో రైల్వే స్కూల్ వారి విద్యార్థులు, నాటక ట్రైనింగ్ విజయ కళ ఆధ్వర్యంలో ఆర్టీసీబస్టాండ్‌లో ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సేఫ్టీ, పర్సనల్ డిపార్ట్మెంట్ అధికారులు, ఐపీఎఫ్ రమేష్ గౌడ్, ఏఎస్ఐ అనంత య్య, కోసిగి స్టేషన్ మాస్టర్, ఆర్పిఎఫ్ సిబ్బంది, నాటక కళాకారులు హనుమేష్, కమల, ప్యూల, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

విశాలాంధ్ర -పత్తికొండ: ఆటో డ్రైవర్లు నియమ నిబంధనలను పాటించాలని అర్బన్ సీఐ మురళీ మోహన్ సూచించారు. ఆదివారం షాదిఖానాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య అధ్యక్షతన ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ సీఐ మురళీ మోహన్, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్ రికార్డులు తప్పక కలిగి ఉండాలని, పరిమితికి మించి ఆటోలలో ప్యాసింజర్లను ఎక్కించుకోకూడదని, ఆటోలను ఎక్కడపడితే అక్కడ ఆపకుండా తమకు కేటాయించిన స్టాండులలో మాత్రమే ప్రయాణీకులను ఎక్కించుకొని ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ తాలూకా కార్యదర్శి రంగన్న, డిప్యూటీ కార్యదర్శి గుండుబాషా, గౌరవ అధ్యక్షులు మాదన్న, ఆటో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, మాలింగ, నాయకులు చంద్ర, హుసేని, నాగరాజు, రవి, సంజీవ రాయుడు, రమేష్, అక్రమ్‌భాష, పులి, ఉచ్చన్న, నెట్టికల్లు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు క్రమశిక్షణను అలవరుస్తాయి

విశాలాంధ్ర -కర్నూలు సిటీ: క్రీడలు విద్యార్థులకు దురాలవాట్లను దూరం చేసి క్రమశిక్షణను అలవరుస్తాయ నిగ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ డాక్టర్ శంకరశర్మ చెప్పారు. నగరంలోని ఎన్.ఆర్.పేట శ్రీలక్ష్మీ హైస్కూల్లో ఆదివారం ఫిజికల్ ఫిట్నెస్‌లో అర్హత సాధించిన సిలంబం (కర్రసాము) క్రీడ రెఫరీలు కోచ్‌ల అభినందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ శర్మ మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే గంజాయి, మాదకద్రవ్యాలు వంటి అలవాట్లకు బానిసలు అవుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో అలాంటి అలవాట్లకు దూరంగా ఉత్తమ పౌరులుగా ఎదగాలంటే తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడల్లో ప్రోత్సహించాలని సూచించారు .క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక ఆరోగ్యం మెరుగుపడి చదువులోనూ రాణిస్తారని వివరించారు. దేశానికి సంబంధించిన ప్రాచీన విద్య అయినా సిలంబం (కర్ర సాము) క్రీడ ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు స్మార్ట్ ఫోన్ల వినియోగం, ఎడతెరిపి లేకుండా టీవీలు చూడటం వంటి అలవాట్ల వల్ల చిన్న వయసులోనే ఊబకాయం, బిపి, షుగర్ వంటి దీర్ఘకాలిక వ్యాధులకు గురవుతున్నారని వివరించారు. అలాగే మారిన జీవనశైలి వల్ల అనేక వ్యాధుల బారిన పడుతున్నారని చెప్పారు. సిలంబం లాంటి క్రీడల్లో పాల్గొనడం వల్ల విద్యార్థులు ఆత్మ రక్షణతో పాటు ఇతరులకు ఉపయోగపడే విధంగా ఎదుగుతారని చెప్పారు.

కార్యక్రమంలో సిలంబం కోచ్ రాఘవేంద్ర, వైస్ ప్రెసిడెంట్ ఉదయ్ కుమార్, కార్యదర్శి మహావీర్ తో పాటు షేక్ గౌస్ బాషా, సుబ్రహ్మణ్యం ,గీత, పూజ ,రఘువీర్, సత్యనారాయణ ,అబ్దుల్ బహదూర్ ,శరణ్య, చరనీ పాల్గొన్నారు.

మాల మల్లేశ్వరుడికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-హెరాలగుంద : మండలంలోని నేర నికి దేవరగట్టు మాలమల్లేశ్వర స్వామికి ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి జనాభిషేకం, పసుపు, బండారార్చన, పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, మంగళహారతితో పూజించారు. పూజారి మనోహరస్వామి భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి ప్రతి మెట్టుకు పసుపు బండారాన్ని కుంకుమార్ని అంటించి భక్తులు మొక్కుతూ గిరి పైకి వెళ్లి మల్లేశ్వర స్వామి దర్శించుకున్నారు. రాత్రి భజన కార్యక్రమాలు జరిగాయి. భక్తులకు ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

దేవస్థానానికి మైక్ సెట్ విరాళం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల పరిధి లోని పీకలబెట్ట గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానానికి టీటీడీ పాలక మండలి సభ్యులు సీతారామరెడ్డి, ఎమ్మెల్యే బాల నాగిరెడ్డి, వైసీపీ రాష్ట్ర యువనాయకులు ప్రదీప్ రెడ్డి, ధరణీరెడ్డిల సహకారంతో ఆదివారం మైక్ సెట్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ రాంపురం రెడ్డి సోదరుల కుటుంబానికి గ్రామస్తులు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు.

ఉద్యోగుల ఆర్థిక బకాయిలకై సమ్మెకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - కర్నూలు సిటీ : రాష్ట్రవ్యాప్తంగా 13 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు రావలసిన ఆర్థిక బకాయిల సాధించుకొనుటకు సమ్మెకు సిద్ధం కావాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్. తిమ్మన్న, జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోకారి, జనార్ధన్ పిలుపునిచ్చారు. ఆదివారం సలాం ఖాన్ ఎస్టియూ భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా హెచ్. తిమ్మన్న మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల పైన కక్షపూరితంగా వ్యవహరిస్తూ ఆర్థిక బకాయిలు చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేస్తోందని చెప్పారు. ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు చెల్లించకుండా ఉక్కు పాదం మోపిందని తెలిపారు. 12వ పిఆర్సి బకాయిలు, మూడు విడుతల కరువు బత్యం బకాయిలు, ఆర్జిత సెలవు బకాయిలు, జీవిత బీమా బకాయిలు, భవిష్య నిధి రుణబకాయలు, మొత్తం కలిపి దాదాపు 30 వేల కోట్లు పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అశాస్త్రీయ విద్యా విధానంతో 3,4,5 తరగతులను విలీనం చేసి ప్రాథమిక విద్యను బలహీనపరిచిందని ఫలితంగా 4 లక్షల మంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుండి ప్రైవేటు పాఠశాలలకు వెళ్లిపోయారని చెప్పారు. సిపిఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి జిపిఎస్ పేరుతో కొత్త నాటకానికి తెర తీశారని తెలిపారు. జిపిఎస్ ను కూడా వ్యతిరేకిస్తున్నామని, కేవలం పాత పెన్షన్ విధానం మాత్రమే ఆమోదయోగ్యమని చెప్పారు.ఉద్యోగుల ఉపాధ్యాయుల భవిష్య నిధి డిపాజిట్ సొమ్ములు సైతం సంక్షేమ పథకాలకు మళ్లించి ఇబ్బందులకు గురి చేయడం అత్యంత శోచనీయమని విమర్శించారు.సిపిఎస్ ఉద్యోగులకు ప్రతినెల చెల్లించాల్సిన 10% మ్యాచింగ్ గ్రాంటును గత మార్చి నెల నుంచి చెల్లించడం లేదని తెలిపారు. ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ నుంచి వచ్చిన 500 కోట్లు దారి మళ్లించి సంక్షేమ పథకాలకు వాడుకోవడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు.గత 20 రోజులుగా సమ్మె చేస్తున్నటువంటి అంగన్వాడి వర్కర్స్, హెల్పర్స్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మెకు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని చెప్పారు. సమావేశంలో ఎస్టీయూ నాయకులు ఎం శ్రీధర్, కే నారాయణస్వామి, శేఖర్, సురేష్ పాల్గొన్నారు.

జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు..

విశాలాంధ్ర-కర్నూలు : నూతన సంవత్సరం సందర్భంగా ఆర్థిక మంత్రి, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, కార్మికమంత్రి గుమ్మనూరు జయరాం, జిల్లాకలెక్టర్ డా.జి.సృజనలు జిల్లా ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. 2024లో జిల్లా ప్రజలు ఆనందంగా, ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో వర్ధిల్లుతూ అందరికీ శుభం జరగాలని వారు ఆకాంక్షించారు.

నేడు స్పందన కార్యక్రమం రద్దు: కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో జగనన్నకు చెబుదాం - స్పందన కార్యక్రమం సోమవారం (నేడు) నిర్వహించాల్సిన ఉంది. కొన్ని అనివార్య కారణాలతోరద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈవిషయం గమనించాలని కలెక్టర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

నేడు పోలీసు స్పందన తాత్కలిక రద్దు: కొన్ని అనివార్య కారణాలతో సోమవారం (నేడు) కర్నూలు, కొత్తపేటలోని కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్ ప్రక్కన గల ఎస్పీ స్పందన కార్యాలయంలో జరిగే 'స్పందన కార్యక్రమం'ను తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు సుదూరప్రాంతాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమముకు రావొద్దని తెలిపారు.జిల్లా ప్రజలు (ఫిర్యాదుదారులు) ఈ విషయాన్ని గమనించగలరని వచ్చే సోమవారం పోలీసు స్పందన కార్యక్రమం యధావిధిగా కోనసాగుతుందని జిల్లా ఎస్పీ వెల్లడించారు.

వార్డు సభ్యులు బోయ బసన్న హఠాన్మరణం

విశాలాంధ్ర - పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన 2వ వార్డు సభ్యులు బోయ బసన్న ఆదివారం హఠాన్మరణం చెందారు. ఇంటి వద్ద బాత్ రూమ్ కు వెళ్లి ఆకస్మికంగా కుప్పకూలి పోయారు. కుటుంబ సభ్యులు అప్రమత్తమై బయటకు తెచ్చి వైద్యం చేయించేలోగా కన్నుమూశారు. 2వ వార్డులోని సమస్యల పరిష్కారం కోసం బసన్న విశేష కృషి చేశారు. బసన్న మృతిపై పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

కార్మికులకు అండగా ఉండి ఉపాధి కల్పిస్తా- టి.జి.భరత్

విశాలాంధ్ర -కర్నూలు : కర్నూలులోని కార్మికులకు అండగా ఉండి ఉపాధి కల్పిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. 3వ వార్డులోని బండిమెట్టలో సెంట్రింగ్ వర్కర్లు, యాక్టింగ్ డ్రైవర్లు లాల్ చాచా, అన్వర్, అక్బర్ భాయ్ బృందం సభ్యులు వైసీపీని వీడి టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో గత 9 ఏళ్ల 9 నెలలుగా పాలన ఎలా ఉందో అందరూ చూశారన్నారు. సరైన నాయకుల చేతిలో పాలన లేక ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. మంచి నాయకుడు, మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎన్నికలు వచ్చినపుడు కులం, మతం పేరు చెప్పి ఓట్లు అడుగుతారని.. కానీ తాను మాత్రం తండ్రి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నట్లు భరత్ తెలిపారు. తమకు, ఇతరులకు ఉన్న తేడాను ప్రజలు గుర్తించాలని కోరారు. త్వరలో మరో పార్టీ నాయకులు వచ్చి ఇక్కడే మీటింగ్ పెట్టి మాయమాటలు చెప్పి ఓట్లు అడుగుతారన్నారు. అయితే మంచి పనులు చేసేందుకు రాజకీయాల్లో ఉంటున్న తమకు ప్రజలు మద్దతివ్వాలన్నారు. టి.జి వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కట్టించడంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. ఆయన చేసిన ఈ మంచి పనుల వల్ల ప్రజలకు ఇప్పుడు త్రాగునీరు అందుతోందన్నారు. 2014లో టి.జి వెంకటేష్‌ని గెలిపించి ఉంటే చెక్ డ్యాం కూడా నిర్మించి కర్నూలుకు త్రాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా లేకుండా చేసేవారన్నారు. తర్వాత వచ్చిన నాయకులు చెక్ డ్యాం నిర్మించాలన్న ఆలోచన కూడా చేయలేదన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని.. ప్రజలకు అండగా ఉండి సమస్యలు లేకుండా చూసుకుంటానన్నారు. యువతకు ఉద్యోగాలు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఒక్క రూపాయి ఇచ్చి.. మీ నుండే మళ్లీ పది రూపాయలు తీసుకుంటున్నారన్నారు. వీటన్నింటిని ప్రజలు గమనించాలన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ధరలు నియంత్రణలో ఉంచుతామన్నారు. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్లా, జావీద్, మౌలాలి, షాహిద్, మాదషా, ఖాజా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు నాగ వీరాంజనేయులు, ఉమామహేశ్వరి, రాజేశ్వరి, హరి క్రిష్ణా రావు, మాబాషా, ఊట్ల రమేష్, టిడిపి సీనియర్ నేతలు మన్సూర్ ఆలీఖాన్, మెహబూబ్ ఖాన్‌లు పాల్గొన్నారు.

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, సోమవారం 01, జనవరి 2024

రేమడూరులో బొడ్రాయి ప్రతిష్ట వాయిదా..!

కోర్టుకు వెళ్లిన అసమ్మతి వర్గం..గ్రామంలో ప్రత్యేక పోలీసు బందోబస్తు

ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయం దోళనలో ప్రజలు

విశాలాంధ్ర - కల్లూరు: రేమడూరు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమం వాయిదా పడినట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత మూడు రోజుల క్రితం గ్రామంలో ప్రారంభమైన లచ్చమ్మ దేవాలయ హెూమ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నిర్వహించాల్సిన బొడ్రాయి కార్యక్రమం హైకోర్టు స్టే తో వాయిదా పడినట్లు గ్రామంలో పంచాయతీ కార్యదర్శి దండోరా వేయించి నిలిపివేయించినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికార పార్టీకి చెందిన ఓవర్గం లచ్చమ్మ గుడి నిర్మాణం చేపట్టాలని వాటితో పాటు నవగ్రహాలు బొడ్రాయి ఏర్పాటు చేసే విషయంలో ఏకపక్షనిర్ణయం తీసుకోవడం గ్రామంలో అసమతి వర్గం ఏర్పడి లచ్చమ్మ గుడి నిర్మాణం దాతల సహకారంతో నిర్మించడం జరిగిందని గ్రామంలో బొడ్రాయి బాగానే ఉంది వాటి స్థానంలో మరో కొత్త బొడ్రాయి ఏర్పాటు చేయడం ఎందుకని వ్యతిరేకించినట్లు తెలుస్తుంది. గ్రామంలో రెండు వర్గాల మధ్య నెల కొన్న అసమ్మతి రోజురోజుకు చాప కింద నీరులా వ్యాపించి బొడ్రాయి ఏర్పాటు విషయం హైకోర్టు దాకా వెళ్లి స్టే తీసుకొచ్చి ఏర్పాటు నిలిపి వేసినట్లు మరొ వర్గ సభ్యులు వెల్లడించారు. ఇలా గ్రామంలోని దేవాలయ సొమ్ము గ్రామం మొత్తం మీదున్న రూ.2.50 లక్షలు లచ్చమ్మ గుడి నిర్మాణం కోసం ఖర్చు చేయడం, రైతులు వేసిన పంటలను కాటావేసే మూడు కాటాల వేలం, ఎకరాకు 500 రూపాయల నిర్ణయం, గ్రామంలో దళితులు ఏర్పాటుచేసిన దళిత సంఘ జెండాను తొలగించడం, గ్రామంలో లేని కొన్ని కుటుంబాలకు స్థలాల కేటాయింపు, పొలాలకు వెళ్లే మట్టి రోడ్ల నిర్మాణాలు , జింకను వేటాడి మాంసం భుజించారనే బలవంతపు కేసు, గ్రామంలో అర్హులైన పెన్షన్ తొలగింపు, గృహాలు నిర్మించుకున్న బిల్లులు అడ్డుకుంటున్న తదితర సమస్యలు గ్రామంలో రోజురోజుకు పెరిగి టిడిపి అధికార పార్టీ వ్యక్తుల మధ్య ఘర్షణలు పొగలాగా వ్యాప్తి చెందుతున్నట్లు తెలుస్తుంది. గ్రామంలో మంచి కార్యక్రమాలు చేపడుతుంటే కొంతమంది ఉద్దేశపూర్వకంగానే అడ్డుకొని గ్రామంలో అల్లర్లు సృష్టించాలని వారి స్వలాభం కోసం గ్రామంలో ఐక్యతను ప్రజలు కోల్పోయేలా చేస్తున్నారని ఒక వర్గం మండిపడుతుంది. మరో వర్గం గత కొన్నేళ్లుగా గ్రామంలో ఎలాంటి సమస్యలు లేవని అధికార పార్టీ నాయకులు లేనిపోని తప్పుడు కేసులు పెట్టి ప్రజలను ఇబ్బందుల గురి చేస్తున్నారని ప్రజలు విసుకు చెంది స్వచ్ఛందంగానే వారి ఆగడాలను అడ్డుకోవడం జరుగుతుందని అందులో భాగంగానే బొడ్రాయి ఏర్పాటు ఏకపక్ష నిర్ణయాన్ని అడ్డుకొని వారికి గ్రామదేవతలు బుద్ధి ప్రసాదించాలని వేడుకున్నట్లు పేర్కొంటున్నారు. అతివృష్టి అనావృష్టి వల్ల రైతులు వేసిన పంటలు దిగుబడులు సరిగా రాక పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితుల్లో రైతులపై కాటాల పేరుతో బలవంతపు వసూలు చేయడం, గ్రామాల్లో వేడుకలు చేసేందుకు ఎకరాకు కొంత సొమ్ము వసూలు చేయాలని చూడు రైతులకు తీవ్ర ఇబ్బంది కలిగించిందని, రైతుల పేర్లతో ఇతర మండలాల్లోని కొంతమంది రైతులకు విద్యుత్ కనెక్షన్ అమ్ముకొని అధికార పార్టీ నాయకులు సొమ్ము చేసుకోవడం వ్యతిరేకించిన రైతులపై కేసులు పెట్టించడం బాధాకరంగా ఉందని, సొంత కుటుంబముకుల మధ్య ఆస్తుల తగాదాలు సృష్టించి వారిపై తప్పుడు కేసులు పెట్టి స్టేషన్ల చుట్టూ తిప్పడంతో కొంతమంది వ్యక్తులు అధికార పార్టీకి దూరమైనట్లు తెలుస్తుంది. జింకను వేటాడి మాంసాన్ని తిన్నారిని వాటికి సంబంధంలేని వ్యక్తులపై కూడా ఇలాంటి ఆధారాలు లేకపోయినా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పి ఇబ్బందులకు గురి చేయడంతో మరి కొంతమంది గ్రామస్తులు అధికార పార్టీతో అంటి అంటనట్లు ఉంటున్నట్లు గ్రామస్తులు పేర్కొంటున్నారు. అంగన్వాడి నిర్వహణలో దళిత అధికారిపై పెత్తనం చెల్లాయించడం దళితవాడలో ఏర్పాటు చేసుకున్న కుల జెండాను తొలగించి ఆ వర్గ మనోభావాలకు దెబ్బతీసేలా చేయడంతో దళిత కుటుంబంలో అధికార పార్టీకి చెందిన వ్యక్తులతో రోజురోజుకు దూరమై ప్రతిపక్ష పార్టీ వైపు మక్కువ చూపడంతో జర్ణించుకోలేని అధికార పార్టీ నాయకులు తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆ వర్గం వాపోతున్నారు.ఇలా గ్రామంలో అనేక సమస్యలు ఎదురై రోజురోజుకీ అధికార పార్టీకి చెందిన వ్యక్తులు ఆగడాలు తీవ్రమై రెవెన్యూ పోలీస్ వేధింపులు రేమడూరు గ్రామంలో రోజురోజుకు తీవ్రమవుతున్నాయని ఎప్పుడు ఏం జరుగుతుందోనని గ్రామస్తులు ప్రాణాల అరచేతిలో పెట్టుకుని జీవించే పరిస్థితులు దాపరిచినట్లు తెలుస్తుంది. గ్రామంలో నెలకొన్న రెండు వర్గాల మధ్య సమస్యలపై సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని వాటిని సద్దుమణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది లేకపోతే భారీ మూల్యం చెల్లించుకునే పరిస్థితిలో ఏర్పడే పరిస్థితిలో గ్రామంలో నెలకొన్నట్లు గ్రామ ప్రజలు తెలుపుతున్నారు.

అంగన్వాడీలను అనగదొక్కాలని చూస్తే ప్రతిఘటన తప్పదని జేఏసీ నాయకుల హెచ్చరిక

విశాలాంధ్ర- కర్నూలు సిటీ: జగన్ ప్రభుత్వం అంగన్వాడీల ఉద్యమాన్ని అనుగదొక్కాలను చూస్తే ప్రతిఘటన తప్పదని జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు హెచ్చరించారు.కర్నూలులో అంగన్వాడీ ల సమ్మె ఆదివారం 20 రోజుకు చేరుకుంది. అంగన్వాడీలు రోజురోజుకు రెట్టింపు ఉత్సాహంతో సమ్మెలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా వివిధ ప్రజా సంఘాలు, ఉద్యోగ సంఘాల మద్దతుతో, అంగన్వాడీలకు రెట్టింపు ఉత్సవం వస్తుందని, ప్రభుత్వం పట్టుదలకు పోకుండా చిరుద్యోగులపై బ్రహ్మాస్త్రం ప్రయోగించవద్దని వారు కోరారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకృష్ణ, ఆవాజ్ నగర కమిటీ కార్యదర్శి ఎస్ఎండి షరీఫ్,ఆవాజ్ నాయకులు నయీమ్ చోటుభాయ్,ఎస్టీయూ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర కార్యదర్శి తిమ్మన్న, గోకారి బాలయ్య ఎస్ నారాయణ, స్వామి, సురేష్, శేఖర్ లు మాట్లాడుతూ అంగన్వాడీలు కోరుతున్న కోర్కెలు న్యాయమైనవని ప్రభుత్వం వెంటనే అంగన్వాడీల కోర్కెలు తీర్చాలని కోరారు. ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తే తాము అండగా నిలబడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మిలిటెంట్ ఉద్యమాలు ఎంతటి నియంతృత ప్రభుత్వా లనైనా మట్టి కరిపిస్తాయని హెచ్చరించారు. జగన్ ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గంతో చెలగాటమాడుతుందని దీని ప్రభావం రానున్న ఎన్నికల్లో జగన్ తప్పక ఓటమి చవిచూస్తారని హెచ్చరించారు. రాష్ట్రంలో 70 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక సంఘాల్లో ఉన్నారని వీరంతా ఉమ్మడిగా వ్యతిరేకిస్తే ఈ ప్రభుత్వం బంగాళా ఖాతంలో కలిసి పోవడం ఖాయమని చెప్పారు.ప్రభుత్వం ఉద్యమాన్ని తక్కువ అంచనా వేస్తే దాని పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని, ప్రభుత్వం వెంటనే తేరు కొని అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని వారు కోరారు ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మనోహర్ మాణిక్యం దీక్షకు మద్దతుగా ప్రసంగించారు. సమ్మె శిబిరంలో 20 మంది అంగన్వాడీలు రిలే దీక్షలో పాల్గొన్నారు. దీక్షలకు అంగన్వాడీ జిల్లా అధ్యక్షురాలు రేణుక, పుష్ప, విజయలక్ష్మి ,సుమలత, స్వామి, దేవి ,శ్రావణి, ఆయాలు చాంద్ భీ హైమావతి మీనాక్షి పరమేశ్వరి పాల్గొన్నారు. ఈ సమ్మెకు సిఐటియు జిల్లా నాయకులు యం గోపాల్ ఎఐటియుసి నగర కార్యదర్శి ఎం చంద్రశేఖర్ నల్లన్న సిఐటియు నగర కార్యదర్శి సిహెచ్ సాయి బాబా ఉపాధ్యక్షులు కె సుధాకరప్ప యస్ మహమ్మద్ రఫీ కె ప్రభాకర్ విజయ్ రామకృష్ణ తదితరులు నాయకత్వం వహించారు చివరగా అంగన్వాడీలు ఆట పాటలతో నిరసన వ్యక్తం చేశారు. టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.

ప్రజలకు ఉపయోగపడే వస్తువులు అందిద్దాం

విశాలాంధ్ర -కల్లూరు: పూలమాలలు, బొకేలు వద్దు నూతన సంవత్సరం సందర్భంగా నన్ను కలవడానికి వచ్చే వారికి ఒక విన్నపం. పూలమాలలు, గజమాలలు, బొకేలకు బదులుగా నిరుపేద పిల్లలకు ఉపయోగపడేలా పుస్తకాలు, పలకలు, పెన్సిల్స్, పెన్నులు, స్కూల్ బ్యాగులు లాంటి ఉపయోగపడే వస్తువుల తో కలవాలని వాటితో వేలాది మంది నిరుపేద పిల్లల అందించి వారిని ఆదుకున్న వారమవుతామని నియోజకవర్గం ఎమ్మెల్యే కాటసాని భూపాల్ రెడ్డి కార్యకర్తలకు నాయకులకు ఆదివారం ఒక ప్రకటన తెలిపారు.

నేడు పోలీసు స్పందన తాత్కలిక రద్దు

విశాలాంధ్ర - కర్నూలు : కొన్ని అనివార్య కారణాలతో సోమవారం (నేడు) కర్నూలు, కొత్తపేటలోని కర్నూలు రెండో పట్టణ పోలీసుస్టేషన్ ప్రక్కన గల ఎస్పీ స్పందన కార్యాలయంలో జరిగే 'స్పందన కార్యక్రమం'ను తాత్కలికంగా రద్దు చేసినట్లు జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.అర్జీదారులు సు దూరప్రాం తాల నుండి వ్యయ, ప్రయాసలతో జిల్లా ఎస్పీ స్పందన కార్యక్రమము కు రావొద్దని తెలిపారు. జిల్లా ప్రజలు విషయం గమనించాలని ఎస్పీ సూచించారు.

చేయి చేయి కలిపారు..ఆలయం నిర్మించారు

విశాలాంధ్ర- హెూలగుంద : హెూలగుంద పాల చెరువు కట్ట పై ఉన్న గాయత్రీ మాత ఆలయం పాడుబడిపోయింది అయితే నూతన ఆలయ నిర్మాణానికి ఆలయ నిర్వాహకులు కుడ్లూరు ఈరప్ప కృష్ణయ్య సూరన్న మరియు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు భక్తులు రాజకీయ నాయకులు అధికారులు చేయి చేయి కలిపి ఆలయాన్ని నిర్మించారు ఆలయ నిర్మాణానికి ఎలాంటి ఆదాయం లేకపోయినా భక్తులు దాతలు చెల్లించిన విరాళంతో ఆలయాన్ని నిర్మించి నూతన కలస ప్రతిష్ట చేశారు ఆలయానికి కొత్త రంగులు వేసి గాయత్రి మాత గోడకు దేవి చిత్రపటాన్ని వివిధ రంగులతో కళాకారులు తీర్చిదిద్దారు ఆలయం ముందు చెత్తాచెదారాన్ని తొలగించి అన్ని హంగులతో ముస్తాబు చేశారు భక్తుల సౌకర్యం కోసం ఆలయ ఆవరణాన్ని చదును చేసి గరుసుమట్టి వేసి ట్రాక్టర్ ద్వారా లెవెలింగ్ చేశారు భక్తులకు నీటి వసతి సౌకర్యం కల్పించదానికి కొత్త బోరును ఏర్పాటు చేశారు గాయత్రీ మాత విగ్రహాల నిర్మాణాల ఏర్పాటు చురుకుగా జరుగుతుందని మంచి ముహూర్తం చూసి ఆలయంలో మాత విగ్రహాన్ని ప్రతిష్ఠాపిస్తామని ఆలయ నిర్వాహకులు

వీరప్ప ఎస్ కృష్ణయ్య సూరన్న ఆదివారం తెలిపారు ఈ సంవత్సరం వర్షాలు తక్కువ ఉన్నప్పటికీ అందరి సహకారంతో కరువు కాటకాల్లోని అందరూ కలిసి చేయి చేయి కలిపి నూతన ఆలయాన్ని నిర్మించారు.

కేకుల కోసం బేకరీలు కిటకిట

విశాలాంధ్ర-హెూలగుంద : హెూలగుంద మండలంలో 31 డిసెంబర్ 2023వ సంవత్సరాన్ని వీడ్కోలు పలుకుతూ జనవరి 1 2024 నూతన సంవత్సరాన్ని స్వాగతం పలకడానికి ప్రజలు యువకులు అధికారులు రాజకీయ నాయకులు స్వచ్ఛంద సేవా సంస్థలు భారీ స్థాయిలో కేకు కొనుగోలు చేయడానికి బేకరీ యజమానులకు ఆర్డర్లు ఇచ్చారు కేకులు కొనుగోలు చేయడానికి బేకరీల వద్ద రద్దీ ఎక్కువ కనిపించింది నూతన సంవత్సరం ఘనంగా జరుపుకోవడానికి బేకరీల వద్ద కేకులు పూలు స్వీట్లు చాక్లెట్లు ఇతర వస్తువుల్లో కొనడంలో వినియోగదారులు ఎక్కువ సంఖ్యలో హాజరయ్యారు

చిన్నారులు విద్యార్థులు సైతం నేను సైతం అంటూ కేకులు చాక్లెట్లు గ్రీటింగ్ లను కొనుగోలు చేసి కొత్త సంవత్సర శుభాకాంక్షలు బంధువులకు తెల్పడానికి సిద్ధమవుతున్నారు వినియోగదారులను ఆకర్షించడానికి బేకరీలను అందంగా బేకరీ యజమానులు ముస్తాబు చేశారు అలాగే రంగురంగుల బేకరీల కేకులను తయారుచేసి వినియోగదారులను ఆకర్షించారు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడానికి రాజకీయ నాయకులను కలవడానికి ముందస్తుగా సమాచారం తెలుసుకొని ఆయాపార్టీ నాయకులు కార్యకర్తలు, సిద్ధమవుతున్నారు మండలంలోని బేకరీలు గిరాకీలతో వినియోగదారులు ప్రజలతో కిటకిటలాడాయి మరికొందరు ఆదోని బళ్ళారి ఆలూరు గుంటకల్ తదితర పట్టణ ప్రాంతాల నుండి వినూత్నమైన రంగురంగుల కేకులను కొనుగోలు చేసి గ్రామాలకు తీసుకువచ్చారు నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఆలయాలు దర్గాలను చర్చులనురంగురంగుల విద్యుత్ దీపాలు అమర్చి అన్ని హంగులతో ముస్తాబు చేశారు.

నూతన సంవత్సర వేడుకలనుబొకేలతో కాకుండా మొక్కలతో చేసుకుందాం..!

విశాలాంధ్ర - నంద్యాల: రెడ్ క్రాస్ యాప్ లో వాలంటీర్ గా నమోదు చేసుకున్న వారికి జనవరి 1న ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో మొక్కల ఉచితంగా పంపిణి చేస్తామన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా, జనవిజ్ఞాన వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ముద్రించిన జనవరి ఒకటి వేడుకలు బొకేలతో కాకుండా మొక్కలతో పుస్తకాలతో జరుపుకుందాం అనే పోస్టర్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి పుల్లయ్య విడుదల చేశారని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా వైస్ చైర్మన్ ఆర్ మారతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. జనవరి ఒకటవ తేదీ నంద్యాల బొమ్మల సత్రం దగ్గర గల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ముందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శుభాకాంక్షలు తెలుపుటకు అవసరమయ్యే మొక్కల పంపిణీ కొరకై ఒక స్టాల్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, రెడ్ క్రాస్ ఆప్ లో వాలంటీర్ గా నమోదు చేసుకొని ఐడి కార్డు చూపించిన వారికి ఈ మొక్కలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందని రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ కోశాధికారి, నాగేశ్వరరావు తెలిపారు. ప్రజా ప్రతినిధులు దగ్గర అధికారుల దగ్గర సేకరించిన మొక్కలను పుస్తకాలను ప్రభుత్వ విద్యా సంస్థలకు పంపిణీ చేస్తామన్నారు.

ఎమ్మెల్యే బంధువులమంటూ దౌర్జన్యాలకు శ్రీకారం

భయబ్రాంతులకు గురవుతున్న పట్టణ ప్రజలు

ఎవరికి చెప్పలేక...ఆందోళన చెందుతున్న ప్రభుత్వ అధికారులు

విశాలాంధ్ర -నంద్యాల రూరల్: మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డికి దూరపు బంధువు కావడం వల్ల అతని దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా వ్యవహరిస్తున్నాడని నంద్యాల ప్రజలు ఆరోపిస్తున్నారు. నంద్యాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే నా బంధువు అంటూ ప్రచారం కావడంతో అతడు చేసే వ్యవహారాలకు, నడవడికకు అలాగే అతని దౌర్జన్యాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది.అతనిని కట్టడి చేసేవారు లేరా.... అంటూ నియోజకవర్గం ప్రజలు గల్లి గల్లి లో మాట్లాడుకోవడం రోజువారి దినచర్య అయింది. ముఖ్యంగా ఇతని దౌర్జన్యాలకు అంతం లేదా అని నియోజకవర్గ ప్రజలు విమర్శిస్తున్నారు....... ఎంతోమందిని భయ బ్రాంతులకు గురిచేస్తూ తన కనుసనల్లో అధికారులను లో వరుచుకొని ఇష్టాను సారంగా వ్యవహరిస్తున్నాడని పట్టణ ప్రజలు బహిరంగంగా చర్చించుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత మూడు సంవత్సరముల క్రితం మున్సిపాలిటీ ఎన్నికల సమయంలో ఒక సీనియర్ విలేకరిని నానా బండ బూతులు తిడుతూ దాడికి ప్రయత్నం చేశారు. అంతలోనే వివిధ పత్రికలు చెందిన విలేకరులు రావడం వల్ల దాడి ప్రయత్నాన్ని తప్పుదోవ పట్టించాడు. ప్రస్తుతము నంద్యాల పట్టణ సమీపంలోనీ కొన్ని స్థలాలు, పోలాలు కోర్టులో కేసు నడుస్తున్న ఇతను అనుచరులు మాత్రం దౌర్జన్యానికి పాల్పడడం కొన్ని సమస్యలకు

నంద్యాల వ్యూ

దారితీస్తుందని పట్టణ ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి, మాజీ మంత్రి శిల్ప మోహన్ రెడ్డి అతనినీ దండించి సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని నంద్యాల నియోజకవర్గ ప్రజలు కోరుచున్నారు.

కార్మికులలకు అండగా ఉండి ఉపాధి కల్పిస్తా- టి.జి.భరత్

విశాలాంధ్ర -కర్నూలు : కర్నూలులోని కార్మికులకు అండగా ఉండి ఉపాధి కల్పిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి టి.జి భరత్ అన్నారు. 3వ వార్డులోని బండిమెట్టలో సెంట్రింగ్ వర్కర్లు, యాక్టింగ్ డ్రైవర్లు లాల్ చాచా, అన్వర్, అక్బర్ భాయ్ బృందం సభ్యులు వైసీపీని వీడి టి.జి భరత్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు.టి.జి భరత్ మాట్లాడుతూ కర్నూల్లో గత 9 ఏళ్ల 9 నెలలుగా పాలన ఎలా ఉందో అందరూ చూశారన్నారు. సరైన నాయకుల చేతిలో పాలన లేక ప్రజలు ఇబ్బందులు పడుతూనే ఉన్నారన్నారు. మంచి నాయకుడు, మంచి ప్రభుత్వం ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఎన్నికలు వచ్చినపుడు కులం, మతం పేరు చెప్పి ఓట్లు అడుగుతారని.. కానీ తాను మాత్రం తండ్రి చేసిన అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ప్రజలను కోరుతున్నట్లు భరత్ తెలిపారు. తమకు, ఇతరులకు ఉన్న తేడాను ప్రజలు గుర్తించాలని కోరారు. త్వరలో మరో పార్టీ నాయకులు వచ్చి ఇక్కడే మీటింగ్ పెట్టి మాయమాటలు చెప్పి ఓట్లు అడుగుతారన్నారు. అయితే మంచి పనులు చేసేందుకు రాజకీయాల్లో ఉంటున్న తమకు ప్రజలు మద్దతివ్వాలన్నారు. టి.జి వెంకటేష్ అధికారంలో ఉన్నప్పుడు సమ్మర్ స్టోరేజీ ట్యాంకు కట్టించడంతో పాటు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారన్నారు. ఆయన చేసిన ఈ మంచి పనుల వల్ల ప్రజలకు ఇప్పుడు త్రాగునీరు అందుతోందన్నారు. 2014లో టి.జి వెంకటేష్‌ని గెలిపించి ఉంటే చెక్ డ్యాం కూడా నిర్మించి కర్నూలుకు త్రాగునీటి ఇబ్బందులు శాశ్వతంగా లేకుండా చేసేవారన్నారు. తర్వాత వచ్చిన నాయకులు చెక్ డ్యాం నిర్మించాలన్న ఆలోచన కూడా చేయలేదన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని.. ప్రజలకు అండగా ఉండి సమస్యలు లేకుండా చూసుకుంటానన్నారు. యువతకు ఉద్యోగాలు, వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. ఈ ప్రభుత్వంలో ఒక్క రూపాయి ఇచ్చి.. మీ నుండే మళ్లీ పది రూపాయలు తీసుకుంటున్నారన్నారు. వీటన్నింటిని ప్రజలు గమనించాలన్నారు. పార్టీ అధికారంలోకి వస్తే ధరలు నియంత్రణలో ఉంచుతామన్నారు. పార్టీలో చేరిన వారిలో అబ్దుల్లా, జావీద్, మౌలాలి, షాహీద్, మాదషా, ఖాజా ఉన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు నాయకులు నాగ వీరాంజనేయులు, ఉమామహేశ్వరి, రాజేశ్వరి, హరి క్రిష్ణా రావు, మాబాషా, ఊట్ల రమేష్, టిడిపి సీనియర్ నేతలు మన్సూర్ ఆలీఖాన్, మెహబూబ్ ఖాన్‌లు పాల్గొన్నారు.

చంద్రబాబును కలిసిన అహమ్మద్ హుస్సేన్

విశాలాంధ్ర - ఆత్మకూరు టౌన్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబును టీడీపీ సీనియర్ నాయకులు రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్, హజ్ కమిటీ మాజీ చైర్మన్ మోమిన్ అహమ్మద్ హుసేన్ కుప్పంలో కలిశారు.ఈసందర్భంగా మాట్లాడుతూ చంద్ర బాబు తనకు శ్రీశైలం నియోజక వర్గం టికెట్ ఇవ్వాలని, తాను 40 ఏళ్లుగాపార్టీలో పని చేశా నని, మీరు శ్రీశైలం నియోజకవర్గంలో ఎవరికి చేయమంటే వారి కోసం పని చేశానని తెలిపారు. ప్రస్తుతం నాకు ముస్లిం మైనార్టీలు, బీసీలు, ఎస్సీ, ఎస్టీలు, ఓసిలంతా మద్దతుగా ఉన్నారన్నారు. ఇంత వరకు పార్టీ మారని నేతగా పేరు ప్రతిష్టలు సంపాదించాను అన్నారు. మైనార్టీలు అధికంగా ఉన్న మా నియో జకవర్గంలో ముస్లిం మైనార్టీనీ ఎమ్మేల్యేగా గెలిపించాలని ప్రజలు కోరుకుంటు న్నారని,తనకు అవకాశం కల్పించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన అధినేత చంద్రబాబు త్వరలో పిలిపించి మాట్లాడతానని

తెలిపారు. ఆయనతో టీడీపీ యువ నాయకుడు మోమిన్ ముస్తఫా ఉన్నారు.